




# తొలి సమయం
దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 170 సోమవారం 23-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## శిక్షించి తీరుతాం: ఇరాన్

**టెహ్రాన్, జూన్ 23:**



ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఆ క్రమంలో ఇరాన్‌లోని మూడు అణు శుద్ధి కేంద్రాలపై ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా దాడి చేసింది. అలాంటి వేళ ఇరాన్ కీలక నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌పై దాడులను తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. అయితే అమెరికా దాడులను ఆయన ఎక్కడా ప్రస్తావించ లేదు. జియోనిస్ట్ శత్రువు పెద్ద తప్పు చేశారన్నారు. ఇంకా చెప్పాలంటే అతిపెద్ద నేరం చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అతడిని శిక్షించవలసి ఉందని స్పష్టం చేశారు. శిక్షించి తీరుతామని తెలిపారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ వేదికగా ఖమేనీ స్పందించారు. ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించింది. అనంతరం ఖమేనీ పైవిధంగా ప్రతిస్పందించారు. ఇక వైట్ హౌస్ వద్ద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్ అణు కేంద్రాల సామర్థ్యాన్ని నాశనం చేయడమేనని తెలిపారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న జాబితాలో ఇరాన్ అగ్రస్థానంలో ఉందని ట్రంప్ స్పష్టం చేశారు. అలాంటి దేశంలోని అణు నిల్వల సామర్థ్యాన్ని నాశనం చేయడం ఒక్కటే మార్గమన్నారు. తద్వారా అణు యద్ధ భయానికి పుల్ పెట్టినట్లు అవుతుందని చెప్పారు. అయితే ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు చర్చలు జరిపేందుకు అమెరికా రెండు వారాల గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ రెండు రోజులకే అమెరికా తన నిర్ణయాన్ని మార్చుకుని ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌పై దాడులకు దిగింది. అయితే అమెరికా కాంగ్రెస్ అనుమతి తీసుకోకుండా.. ఇరాన్‌పై ట్రంప్ దాడికి దిగడం గమనార్హం. మరోవైపు ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమన్ నెతన్యాహు.. అమెరికాను ప్రశంసలతో ముంచెత్తారు.

## శాంతిని నెలకొల్పాలి: మోదీ



న్యూఢిల్లీ, జూన్ 22: ప్రధాని మోదీకి ఆదివారం ఇరాన్ అధ్యక్షుడు పేజేష్కియాన్ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతలపై మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇరువర్గాలు దౌత్య మార్గాలు, చర్చల ద్వారా పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పి, భద్రత, సుస్థిరతను స్థాపించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు మోదీ ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. ఇరాన్‌పై అమెరికా దాడిపై ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే విస్ఫోటనం అంచున ఉన్న ప్రాంతంలో ఉద్రిక్తతలను పెంచడం వల్ల అంతర్జాతీయ శాంతి, భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు, అమెరికా దాడుల నేపథ్యంలో ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ వద్ద ఎలాంటి రేడియేషన్ లీకేజీ లేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ(ఐఏఈఏ) చీఫ్ రాఫెల్ గ్రాసీ ప్రకటించారు. ఇరాన్‌పై అమెరికా దాడిని పాకిస్థాన్ కూడా ఖండించింది. తనను తాను రక్షించుకునే హక్కు ఇరాన్‌కు ఉందని స్పష్టం చేసింది.

## జాప్యం వద్దు.. నియామక పత్రాలు ఇవ్వండి

**ప్రభుత్వానికి గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థుల విజ్ఞప్తి**

**హైదరాబాద్, జూన్ 22:** గ్రూప్-1కు ఎంపికైన వారికి జాప్యం చేయకుండా నియామకపత్రాలు అందించాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరారు. మూడేళ్ల క్రితం గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఎంతో కష్టించామని, రెండు సార్లు పరీక్షల రద్దు, మళ్లీ నిర్వహణ తర్వాత ఎట్టకేలకు తుది జాబితా విడుదలైనా నియామక ప్రక్రియ పూర్తికావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్-1 పోస్టులకు ఎంపికైనవారు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తైన తర్వాత కొందరు ఉద్దేశపూర్వకంగా కోర్టులో కేసులు వేసి కావాలని అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియామక ప్రక్రియలో జాప్యం జరిగితే గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల భర్తీపైనా ప్రభావం పడుతుందని, బ్యాక్‌లాగ్ పోస్టులు పెద్దసంఖ్యలో మిగిలిపోతాయన్నారు. పరీక్షలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్తి పారదర్శకతతో నిర్వహించిందని, ఎలాంటి అవకతవకలు, అక్రమాలకు అవకాశమే లేదన్నారు.




- ఇరాన్ అణు కేంద్రాలపై.. అమెరికా బాంబుల వర్షం
- 2 వారాల గడువిచ్చి రెండ్రోజుల్లోనే రంగంలోకి దిగిన అగ్రరాజ్యం
- ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ కేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులతో బీభత్సం
- ఒక్క ఫోర్డోపైనే 12 జీబీయూ-57 బాంబులు
- 30 దాకా తొమహాక్ క్షిపణులతో దాడులు
- ఇరాన్ అణు కార్యక్రమాన్ని నాశనం చేశాం
- దాడుల తర్వాత వైట్‌హౌసలో ట్రంప్ ప్రకటన
- అధికార మార్పిడి తర్వాతే శాంతి స్థాపన
- ఇరాన్ నాయకత్వ మార్పుపై నెతన్యాహు
- ప్రతీకారం తప్పదన్న ఇరాన్.. రష్యాతో చర్చలు
- అగ్రరాజ్యం అణ్వస్త్ర ఒప్పందాన్ని ఉల్లంఘించింది
- అణు ఒప్పందం నుంచి వైదొలుగుతాం: ఇరాన్
- అత్యంత సురక్షిత బంకర్‌కు తరలిన ఖమేనీ
- ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేసిన ఇరాన్
- టెల్‌అవీవ్, హైఫా, గలీలి, క్రయోట్, ఆరాలో నష్టం
- ఇరాన్‌పై కొనసాగిన ఇజ్రాయెల్ దాడులు

టెల్‌అవీవ్/టెహ్రాన్/న్యూయార్క్/న్యూఢిల్లీ, జూన్ 22: ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధంలో అమెరికా రంగంలోకి దిగింది. అగ్రరాజ్యం బీ2 బాంబర్లతో విరుచుకుపడింది. ఇరాన్‌లోని ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ అణు కేంద్రాలపై బీయూ-57 బంకర్-బస్టర్ బాంబులు, తొమహాక్ క్షిపణులతో భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో మూడు అణుకేంద్రాలు నేలమట్టమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిలువరించినట్లు.. ఈ విషయంలో తమ లక్ష్యాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. అమెరికా సహకారానికి ఇజ్రాయెల్ కృతజ్ఞతలు తెలపగా.. ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమైంది. "అమెరికా యుద్ధాన్ని ప్రారంభించింది. ముగించడం మా వంతు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. రష్యా మాజీ అధ్యక్షుడు మెద్వదెవ్ ఏకంగా "ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకుంటే.. ఆ దేశానికి న్యూక్లియర్ వార్‌హెడ్లను అందజేయడానికి ఎన్నో దేశాలు సిద్ధంగా ఉన్నాయి" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రేరేపిత మిలిటెంట్ గ్రూపులు హౌతీ, హమాస్ కూడా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికాను హెచ్చరించాయి. అమెరికా దాడులకు ప్రతిగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర క్షిపణి దాడులు జరిపింది. టెల్‌అవీవ్, హైఫా తదితర ప్రాంతాల్లో తీవ్ర నష్టం నమోదైంది. తమ అమ్ముల పొదిలోని 'కోరంషహర్-4 మిసైల్'ను తొలిసారి ప్రయోగిస్తామని ఐఆర్‌జీసీ ఆదివారం ఉదయం ప్రకటించగా.. సాయంత్రానికి ఆ క్షిపణులను నిల్వ ఉంచిన కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేయడం గమనార్హం..! ఇరాన్‌కు రెండు వారాల సమయం ఇస్తున్నట్లు శుక్రవారం ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రెండ్రోజుల్లోనే రంగంలోకి దిగారు. ఆదివారం తెల్లవారుజామున ప్రణాళికను అమలు చేసి, సగం ప్రపంచం నిద్ర లేచేలోపే "ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. ఈ మూడు అణుస్థావరాలపై తాము విజయవంతమైన దాడిని పూర్తిచేశామని వైట్‌హౌసలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రపంచంలో మరే మిలటరీ ఇలా చేయలేదంటూ అమెరికా సైన్యాన్ని కొనియాడారు. "శాంతిని నెలకొల్పేందుకు ఇరాన్ ముందుకు రావాలి. లేకపోతే.. మళ్లీ దాడిచేస్తాం" అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఇరాన్ ప్రతీకారానికి దిగితే.. ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆ వెంటనే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్ ప్రభుత్వాధినేతలు అమెరికా దాడులను ధ్రువీకరించినట్లు ఐఎసఆర్‌జీ అనుబంధ మీడియా ఐఎసఎన్‌ఏ వెల్లడించింది. "యుద్ధం ఇప్పుడే ప్రారంభమైంది" అని పేర్కొంది. ఇరాన్‌పై దాడుల సందర్భంగా అమెరికా తమతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుందని ఐడీఎఫ్ తెలిపింది. కాగా.. ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ అణు కార్యక్రమం కేవలం ఆర్నెల్లు వాయిదా పడుతుందని, అందుకే దాన్ని మూడేళ్లకు పొడిగించేలా అమెరికా రంగంలోకి దిగిందని 'న్యూయార్క్ టైమ్స్' పేర్కొంది. ట్రంప్ కూడా "ఇజ్రాయెల్ 75శాతం కార్యక్రమాన్ని పూర్తిచేస్తే.. మేము మిగతా 25శాతం దాడులతో ఓ ముగింపునిచ్చాం" అని వ్యాఖ్యానించారు.

**అప్పుడే శాంతి: నెతన్యాహు**

ఇరాన్ భవితవ్యం నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అధికార మార్పిడి జరిగితేనే శాంతి జరుగుతుందని పరోక్షంగా అన్నారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. "ట్రంప్‌నకు కృతజ్ఞతలు. ట్రంప్, నేను తరచూ చెబుతుంటాం. శాంతి అనేది బలప్రయోగం ద్వారానే సాధ్యం. అందుకు ఓ ప్రతినిధి(ఇరాన్ అధికార మార్పును ఉద్దేశించి) అవసరం. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ప్రభుత్వాన్ని కూలదోయడానికి.. అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలను నాశనం చేయడానికి ట్రంప్ చేసిన సాహసాన్ని చరిత్ర గుర్తుంచుకుంటుంది. ఈ నిర్ణయం పశ్చిమాసియా శ్రేయస్సు, శాంతి భవితకు దారితీస్తుంది" అని వ్యాఖ్యానించారు.

**అమెరికాతో చర్చల్లేవు: ఇరాన్**


తమ అణు కేంద్రాలపై అమెరికా దాడిని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ప్రతిస్పందన కోసం అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి వ్యాఖ్యానించారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస) చార్టర్, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఆరోపించారు. "అమెరికా చర్యలు తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయి. దీనిపై ఐరాసలో ప్రతి సభ్యదేశం ఆందోళన తెలపాలి. ఇరాన్ సార్వభౌమత్వాన్ని, ప్రజలను రక్షించడానికి అన్ని అవకాశాలను వినియోగించుకుంటాం. ఇప్పుడే రష్యాకు వెళుతున్నాను. సోమవారం ఉదయం పుతిన్‌తో భేటీ అవుతాను. తదుపరి కార్యాచరణను ఆ తర్వాత ప్రకటిస్తాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక అమెరికాతో చర్చలుండవని తేల్చిచెప్పారు. అణు ఒప్పందం నుంచి వైదొలగుతామని ప్రకటించారు. అమెరికా యుద్ధాన్ని ప్రారంభించిందని, ఇరాన్ ముగింపునిస్తుందని వ్యాఖ్యానించారు. ఇక, ఇరాన్ ప్రభుత్వం అమెరికా దాడికి ముందే శుద్ధి చేసిన యురేనియంను ఫోర్డో నుంచి ఇతర ప్రాంతాలకు తరలించినట్లు రాయిటర్స్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఒకట్రెండ్రోజుల ముందు ఆ ప్రాంతంలో కిలోమీటర్ల కొద్దీ ట్రక్కులు మోహరించిన ఉపగ్రహ చిత్రాలను ఆధారాలుగా చూపింది.

## కాళేశ్వరం విచారణ సీబీఐకి ఇవ్వాలి

**కాంగ్రెస్ సర్కారుపై నమ్మకం లేదు**

**మాకు అవకాశం ఉంటే ఈపాటికే.. కేసీఆర్, కేటీఆర్‌ను జైల్లో వేసేవాళ్లం**


**కేటీఆర్‌కు నోటీసులు డ్రామా: సంజయ్**



**కరీంనగర్, జూన్ 22:** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచారణపై తమకు నమ్మకం లేదని, సీబీఐ విచారణ జరపాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో బీజేపీపై విషప్రచారం జరుగుతోందని తెలిపారు. కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని ప్రధాని మోదీ, అమిత్‌షా, నడ్డా మాట్లాడారని.. అదే బీజేపీ వైఖరి అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో పని లేకుండా కేంద్రమే నేరుగా సీబీఐతో విచారణ చేయించే అవకాశముంటే కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల్లో ఈపాటికే కేసీఆర్, కేటీఆర్‌ను జైలులో వేసే వాళ్లమని సంజయ్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్‌రెడ్డి సర్కారే రక్షణ కవచంగా ఉంటోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో సీబీఐ విచారణ జరపాలని రాహుల్‌గాం?ధీ చెప్పిన మాటలేమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాణేనికి బొమ్మా బొరుసు లాంటివని చెప్పారు. రూ.38 వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టును రూ.లక్షా 20 వేల కోట్లకు అంచనాలు పెంచిన కేసీఆర్ కుటుంబం రూ.వేల కోట్లు దోచుకుందని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. నాడు కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరపాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్.. నేడు అధికారంలోకి వచ్చినా సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేకపోవడంతోనే కాళేశ్వరం డిజైన్ మార్చామని చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత ఉన్నట్లు సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఇచ్చిందని, కావాలంటే ఆ కాపీని వాళ్లకు పంపుతానని చెప్పారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కడితే రూ.38 కోట్లతోనే పూర్తయ్యేదన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎసఏ) రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం పార్లమెంట్ ఆమోదించి ఏర్పాటు చేసిన సంస్థ అని, దాని స్వతంత్రపైనే బురదజల్లుతారా..? అని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదం, సబ్ కమిటీ సిఫారసులతో కాళేశ్వరం కట్టారని బీఆర్‌ఎస్ చెబుతుంటే, ఆ ఆధారాలను కాంగ్రెస్ సర్కారు ఎందుకు బయటపెట్టడంలేదని ప్రశ్నించారు. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారని, ఆయన వాస్తవాలను ఆధారాలతో ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడం డ్రామా అని, అందుకే ఎన్ని కేసులున్నా ఆయన్ను అరెస్ట్ చేయడం లేదని సంజయ్ విమర్శించారు.

## పంచాయతీలకు పెండింగ్ నిధులు ఇవ్వండి

**మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ**



**హైదరాబాద్, జూన్ 22:** మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్కకు ఆదివారం హరీశ్‌రావు లేఖ రాశారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయి, పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచ్‌లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఆ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2019లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మోదీ నేతృత్వంలో అద్భుత ప్రగతి

**- ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా భారత్**

**- ఉగ్ర పాక్‌కు క్షిపణి దాడులతో సమాధానం - బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి: కిషన్ రెడ్డి**

**బోయినపల్లి, జూన్ 22 :** ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారు 11 ఏళ్లుగా నీతిమంతమైన, పారదర్శక, సమర్థ పాలన అందిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. విదేశీ, ఐటీ, రక్షణ రంగ ఎగుమతుల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ బలమైన ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలు ఏ సమావేశం నిర్వహించినా భారత ప్రధానిగా మోదీ ముందు వరుసలో నిలబడే స్థాయికి మన దేశం ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్‌లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో స్వచ్ఛభారత్ టాయిలెట్ నుంచి చంద్రమండలంలో త్రివర్ణ పతాకం ఎగురవేసే వరకు ప్రతి రంగంలో అద్భుత ప్రగతి సాధించామని పేర్కొన్నారు. యూపీఏ హయాంలో రోజూ మీడియాలో కుంభకోణాలే పతాక శీర్షికల్లో ఉండేవని విమర్శించారు. కేంద్రం నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. అమెరికా రోడ్లను తలదన్నేలా నేడు మన దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని తెలిపారు.

## జనగామ నియోజకవర్గ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గందమాల నవనీత

**బచ్చన్నపేట జూన్ 22 తొలి సమయం న్యూస్**



జనగామ జిల్లా కేంద్రంలోని శనివారం విజయ ఫంక్షన్ హాల్ లో బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ ని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.జనగామ అసెంబ్లీ అధ్యక్షురాలు గా గందమాల నవనీతని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.అనంతరం నవనీత మాట్లాడుతూ నాపై నమ్మకంతో అసెంబ్లీ అధ్యక్షురాలుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కి,ఈ బాధ్యతకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నంకి,జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ కి జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియచేసారు.నా వంతు బాధ్యతగా బహుజన్ సమాజ్ పార్టీ జెండాను జనగామ నియోజకవర్గంలో ఎగిరే వరకు అహర్నిశలు కృషి చేస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన రాజు ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర అఖిల్, జిల్లా కోశాధికారి తాండ్ర సిద్దులు,జిల్లాకార్యదర్శి గువ్వల బిక్షపతి, జిల్లా ఈసి మెంబెర్ తాండ్ర లావణ్య,స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ అధ్యక్షులు జలగం ప్రవీణ్, పాలకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు చింత గణేష్,వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**తొలి సమయం కొడకండ్ల జూన్ 22**

దేవర్పుల మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగాం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరి జితేందర్ రెడ్డి హాజరై కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యతను యోగ సాధన ద్వారా మానవ శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుట వల్ల ఎలాంటి వ్యాధులు దరిచేరవు. సర్వరోగ నివారిణి యోగ ఈ ఆధునిక కాలంలో ప్రజలంతా ప్రతిరోజు ఉరుకులు పరుగుల తో తమ జీవితాన్ని గడుపుతున్నారు. అందువల్ల బిపి షుగర్ ఇతర వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.కావున ప్రతి ఒక్కరు రోజు కనీసం 15 నిమిషాలు యోగ సాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఈరోజుల్లో తినే ఆహార పదార్థాలు కలుషితం కావడం వలన వివిధ వ్యాధులు వచ్చే అవకాశాలు కలవు.ఈ వ్యాధులు రాకుండా ఉండాలంటే యోగ ద్వారా శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించవచ్చు. యోగాతో శరీర దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుంది. యోగ ద్వారా శరీరంలో ప్రతి అవయవానికి ప్రయోజనం కలుగుతుంది.అని కల్లూరు జితేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె భాస్కర్, ఎన్ఎస్ఎస్



ప్రోగ్రామ్ ఆఫీసర్ అరుణాకర్, అధ్యాపకులు రాధిక, చైతన్య, హరిత, భాను,అనురాధ, రవి,మహేష్,ఉదయ్ భవాని, రహీమున్నీసా, శ్రీనివాస్, సైదులు,నరేష్ శ్రీకాంత్,పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం తొర్రూరు జూన్ 22**

తొర్రూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమీక్షా సమావేశం ఏర్పాటుకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఈ సందర్భంగా మాట్లాడుతూ:–రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ విజయం దిశగా అందరు పని చేయాలిఈ మోసపూరిత కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక మొత్తం ఫెయిల్ అయింది.మనం చేసిన అభివృద్ధి ని ప్రజల వద్దకి తీసుకెళ్లి వారికీ నిజాలు తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలి.నాట్లకి నాట్లకి మధ్యన రైతు బంధు వేసింది మన కెసిఆర్ అయితే ఓట్లకి ఓట్లకి మధ్యన రైతు భరోసా వేసే ఈ కపట కాంగ్రెస్ మధ్యలో 2 సార్లు రైతు భరోసా ఎగగొట్టారు.ఈ విషయం రైతులకి అర్థం అయ్యేలా చేయాలి.అని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో 6 మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మహిళా బీసీ మంత్రి కొండా సురేఖ పై చిన్న చూపు చూస్తే ఊరుకోం

### బీసీలు అంటే అంత చిన్న చూప అంకార్ మధు

**తొలి సమయం వరంగల్ జూన్ 22**

చిన్న కోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు మాట్లాడుతూ బీసీ మహిళా మంత్రి కొండా సురేఖని ఉద్దేశించి వరంగల్ జిల్లాకు చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు ఆమె పనితీరుపై కామెంట్లు చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా పనిచేసిన కొండా సురేఖ ప్రతి గ్రామానికి సిసి రోడ్లు ,గ్రామపంచాయతీ కార్యాలయాలు, రోడ్లు ఇతర ఇతర అభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు.కేవలం బీసీ మహిళ మంత్రి కావడంతో కొంతమంది అగ్ర కుల నాయకులు ఆమెపై కావాలని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా మంత్రి కొండా సురేఖ పై చెడు ప్రచారాలు ఆపకపోతే బీసీ సమాజం మొత్తం ఏకతాటి పైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. కొంతమంది కుల అహంకార నాయకుల వలన కాంగ్రెస్ పార్టీకి కూడా చెడ్డపేరు వస్తుందని అన్నారు.అగ్రకుల నాయకులకు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో వర్కర్స్



కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి మహేష్, సేవాదళ్ మండల కార్యదర్శి చొప్పదండి విద్యాసాగర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్




**తొలి సమయం వరంగల్ జూన్ 22**

రాష్ట్రంలో తొలి సారి నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన వరంగల్ మట్టేవాడ ఇరుకుళ్ళ వేద ప్రకాష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు.పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి.. కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులకు గత నెల ఏప్రిల్ 7 వ తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు మరో మరో మారు నెల 26వ తారీఖున నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై మరో కరీంనగర్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయినట్లు సీపీ వెల్లడించారు.రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతుందని.. అలాగే ఎవరైనా విక్రయిస్తే7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజ

### పిఎసిఎస్ చైర్మన్ పేట రాము

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 22**



దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు భూమి పూజ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ రాము హాజరై ముగ్గులు పోయడం జరిగినది. లబ్ధి రులు బషీపంగ దుర్గమ్మ %ఃని/శీ% ముత్తయ్య ఈ కార్యక్రమంలో కామసాని సుధాకర్ సయ్యద్ యాకుబ్.. రేసు మల్లయ్య..బోర శ్రీను..వాసిరెడ్డి ఉపేందర్.. గొడుగు మధు.. గూండాల లక్ష్మణ్..మిడితపల్లి రమేష్.. తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు..



**తొలి సమయం, మహబూబాబాద్ జూన్ 22:**

హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎంపీ పోరిక బలరాం నాయక్ ను తన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు కాలనీకి సంబంధించిన అనేక విషయాలను కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కట్ల వెంకన్న వివరించారు, వెంటనే స్పందించిన ఎంపీ వారం రోజుల్లో కాలనీకి వస్తానని, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కాలనీ వాసులు తెలిపారు.ఈకార్యక్రమంలో కాలనీకి సంబంధించిన ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి బుచ్చిరెడ్డి కరుణాకర్ రెడ్డి బాలునాయక్ మల్లారెడ్డి,నర్సిరెడ్డి, యాదగిరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగుంజేడు ముసలమ్మ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**తొలిసమయం కొత్తగూడ జూన్ 22**

శ్రీగుంజేడు ముసలమ్మ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం కొత్తగూడ మండల కేంద్రంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో అన్ని పదవులకూ ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గాంధీనగర్ గ్రామానికి చెందిన సిద్ధబోయిన భద్రయ్య,ఉపాధ్యక్షుడిగా కొత్తగూడ గ్రామానికి చెందిన గుమ్మడి సమ్మయ్య,ప్రధాన కార్యదర్శిగా మైలారం గ్రామానికి చెందిన బోడ బిక్షపతి,కోశాధికారిగా కొత్తగూడ గ్రామానికి చెందిన శ్రీరామ్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగాసిద్ధబోయిన కిషన్,మూడు రమేష్,షైక్ యాకుబ్ పాషా,ఈసం సమ్మయ్య,నానబోయిన రవి,బానోత్ ఈరన్న,గోవు సాంబశివరావు,పరకాల సాంబయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో

## డిప్లొమా కోర్సెస్‌కు ఆహ్వానం

### డిప్లొమా ఫ్యాషన్ కోర్సుకు దరఖాస్తులు



**తొలి సమయం వరంగల్ జూన్ 22**

ముస్లిం వెల్ఫేర్ సొసైటీ, సెట్విన్సంయుక్త ఆధ్వర్యంలో డిప్లొమా ఇన్ ఫ్యాషన్ డిజైన్ (3 నెలల సర్టిఫికెట్) కోర్సుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు మహ్మద్ సిరాజ్ అహ్మద్ ఒక ప్రక టనలో తెలిపారు. వివరాలకు హనుమకొండ బొక్క లగడ్డ ఈద్గా దగ్గరలోని ఐడియల్ స్కిల్ డెవల ప్మెంట్ సెంటర్, 9849325271 నంబర్లో సం ప్రదించాలని సూచించారు.

# డయేరియా మరణాలను అరికట్టాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు**

**ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం**

**స్టాప్ డయేరియా క్యాంపియన్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు.**



**తొలి సమయం వరంగల్ జూన్ 22**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుందని గ్రామాలలో క్లోరినేషన్ చేసి నీటిని అందించాలన్నారు. డయేరియా నివారణకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ-శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, విద్యాశాఖ, రూరల్ డెవలప్మెంట్, మిషన్ భగీరథ శాఖలు సమన్వయంగా పని చేయాలన్నారు.గ్రామాలలో 0%-%5 సంవత్సరాల పిల్లలు ఉన్న ఇళ్ల ఓఆర్ఎస్, జింక్ ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు.ఈనెల 16 నుండి 31 వరకు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు . ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలల్లో కూడా డయేరియా పై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్య సేవలు వినియోగించుకొని డయేరియా వ్యాధి గురికాకుండా ఉండాలని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో 78840 ఐదు సంవత్సరాల లోపు మంది పిల్లలు ఉన్నారని, ప్రతి శిశువుకు ఈ క్రింది లక్షణాలు తీవ్రనీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, వాంటింగ్స్, అస్వస్థత, మగతగా ఉండడం, జ్వరము ఉన్నట్లయితే వారికి ఓఆర్ఎస్ ద్రావణంతో పాటు జింక్ టాబ్లెట్లు లేదా సిరప్ ఇస్తామని తెలిపారు.జిల్లాలో %ూ=ూ% ప్యాకెట్లు రెండు లక్షలు జింక్ టాబ్లెట్లు 25000 జింక్ సిరప్ బాటిల్స్ 2350 అందుబాటులో ఉన్నాయని తెలిపినారు.ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ తయారు చేయు విధానము మరియు జింకు తీసుకునే విధానమును గృహ సందర్శనకు వెళ్ళినప్పుడు తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రజలకు నిరంతరము ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామని, వివరించినారు. సాధారణంగా వర్షాకాలంలో కలుషితమైన నీరు కలుషితమైన ఆహారము వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వలన ఈగల వలన ఈ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపినారు పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు వివిధ శాఖలు వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయపరచుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మున్సిపాలిటీ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వర్ధన్నపేట మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్ ,సి డబ్ల్యూ ఓ రాజమణి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన సుజన్ తేజ, డి ఆర్ డి సూపరింటెండెంట్ భవాని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# 23 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ

**బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి- అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**తొలి సమయం వరంగల్ జూన్ 22**

జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట రెడ్డి అన్నారు,శుక్రవారం రోజున కలెక్టరెట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో, సమన్వయ,సమీక్షా సమావేశం బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి అధ్యక్షత జరిగింది,ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు.జూన్ 23 నుండి 30 వరకు వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ మరియు ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు.ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. సంస్థలకు సంబంధించిన భవనాల ఫిట్నెస్,వాటర్ ప్యూరిఫికేశన్,శానిటేషన్ సర్టిఫికెట్స్ సంబంధిత శాఖల నుండి తీసుకోవాలని, సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సూచనలతో రూపొందించుకొని అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ



కోసం చర్యలు తీసుకావాలని అన్నారు. డిఎంఅండ్హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధి కారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి,జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక,శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి,జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిస్టర్ జెస్సీ సిరియాక్,బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని ప్రకృతిని కాపాడటం కోసం ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి




**తొలి సమయం వరంగల్ జూన్ 22**

మానవ మనుగడకై ప్రకృతిని కాపాడటం కోసం ప్రతి ఒక్కరు మొక్కను నాటి వాటిని సంరక్షించాలని కళాశాల ప్రిన్సిపాల్ రెహ మాన్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు, హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, టీజీ ఎన్బీ శాఖ, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జయంతి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ %-% "పచ్చని ప్రకృతిని కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. అలాగే యువత చెడు వ్యసనాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి" అని పేర్కొన్నారు.టీజీ ఎన్బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, "డ్రగ్స్ పట్ల యువతలో సరైన అవగాహన పెరగాలి. డ్రగ్స్ అనే మహమ్మారిని అంతమొందించేందుకు యువత ముందుండాలి" అని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడుతూ, "డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయి. విద్యార్థులు జీవితంలోఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని నిష్ఠతో ముందుకు సాగాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీ ఎన్బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మరియు సిబ్బంది, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ తిరుపతి, ఎన్సీసీ లెఫ్టినెంట్ స్వామి మరియు సిబ్బంది , కళాశాల లెక్చరర్ నహేద, నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి, డీసీపీఓ ఇంచార్జ్ ప్రవీణ్, ఎఫ్ఆర్ఓ రవి కృష్ణ, విమెన్ హబ్ కోఆర్డినేటర్ కల్యాణి, సఖి అడ్మిన్ హైమవతి, నషా ముఖ్త్ భారత్ అభియాన్ కోఆర్డినేటర్ తేజస్విని, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది రాజేష్, రజిత, మానస స్వర్ణలత, కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు డ్రగ్స్ వ్యతిరేకంగా యువతలో చైతన్యం పెంచే ప్రయత్నం జరిగింది.

# మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపేది లేదు

**- హెూంమంత్రి అమిత్? షా స్పష్టత**

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూన్ 22 :**

మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపేది లేదని హెూం మినిస్టర్ అమిత్ షా స్పష్టంగా అన్నారు ఆయుధాలు విడిచి జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. వర్షాకాలంలో కూడా నక్సల్స్? ఏరివేత కొనసాగుతుందని, మార్చి 2026లోగా నక్సల్స్?ను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యం అన్నారు.ఆయుధాలు వదలిన వారిని తాము హృదయపూర్వకంగా స్వాగతిస్తామని తెలిపారు. రెండు రోజుల పర్యటన సందర్భంగా పలు కీలక పనులకు శంకుస్థాపన ఆయన ఈ మేరకు ఛత్తీస్?గఢ్?లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఛత్తీస్గఢ్లో విష్ణు దేవ్ సాయి ప్రభుత్వం దూసుకు పోతుందని, నక్సల్స్? ఏరివేతలో అతిపెద్ద విజయం సాధించారని అమిత్ షా ప్రశంసించారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ను వేగవంతం చేయడమే కాకుండా, ఎప్పటికప్పుడు దానికి మార్గనిర్దేశం చేస్తూ వస్తుందని తెలిపారు. తాను గత పదకొండు సంవత్సరాలుగా ఛత్తీస్గఢ్కు వస్తున్నాని చెప్పారు. ఛత్తీస్గఢ్ను అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని



మోదీకే దక్కుతుందని వ్యాఖ్యాని ంచారు. అంతకుముందు ఛత్తీస్గఢ్లోని నవ రాయ్పూర్ అటల్ నగర్లో మూడు నూతన కార్యక్రమాలకు అమిత్ షా ఆదివారం శంకుస్థాపన చేశారు. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ పనులు ప్రారంభించారు. వాటితో పాటు ఎన్ఎఫ్ఎస్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్, ఛత్తీస్గఢ్-ఐహబ్ కూడా ప్రారంభించారు.

## మంత్రి సీతక్కకు మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ

**తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ జూన్ 22:**



రాష్ట్రంలో గ్రామాల స్థితి, పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారిందనిలి లేఖలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శుల పనితీరు వల్ల తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తమ సొంత నిధులు ఖర్చు చేస్తున్నారని, ఆ బిల్లులు రాక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మాజీ సర్పంచులకు సైతం బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ వస్తే.. బిల్లులు రావడం మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున త్వరగా విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు ఆరు డిమాండ్లను హరీశ్‌రావు తన లేఖలో ప్రస్తావించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని, గతంలో చేసిన పనులకు మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలని పేర్కొన్నారు. గత మూడు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలన్నారు. గతేడాది నవంబర్‌లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమని, వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ సి ఏం జగన్ కన్వాయ్ ఆక్సిడెంట్

**మృతుడి బాధిత డ్రైవర్ ను అదుపులోకి పోలీస్ లు**

**సంఘటనకు సంబంధించి అనేక విషయాల పై ఆరా..**

**తొలి సమయం డిస్క్ హైదరాబాద్ జూన్ 22 :**



ఇటీవల మాజీ సీఎం వైఎస్ జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటనలో కాన్వాయ్ ఢీకొని సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే

ఈ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో ప్రమాదానికి కారణం అయిన జగన్ కారు డ్రైవర్ రమణరెడ్డి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రమాదం జరిగినపుడు వ్యక్తి కారు కింద పడినట్టు గుర్తించారా లేదా? ఈ విషయాన్ని జగన్ కు తెలిపారా? వాహనాన్ని ఆపకుండా ఎందుకు వెళ్లిపోయారు?లి వంటి తదితర విషయాలపై రమణరెడ్డి నుంచి సమాచారం తెలుసుకుంటున్నారు. జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి జగన్ కారు కింద నలిగిపోయిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## స్థానికసంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం మనదే

**మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 22:**



బూటకపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్డి నాయక్ అన్నారు.

కొరివి మండలం అయ్యగారు పెల్లి గ్రామంలో డోర్నకల్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నెరవేర్చలేని హామీలతో మభ్యపెట్టిన కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికలలో గట్టి గుణపాఠం తప్పదు అన్నారు

మురుగు భక్తర్గల్ మానాడుకు ఎ పి సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వేదపండితులకు పవన్ కళ్యాణ్ సాష్టాంగ నమస్కారం చెయ్యడం ఆసక్తి చోటు చేసుకుంది



# ఖరీఫ్ సాగు సమస్యలు తీరేనా



హైద్రాబాద్ : 'వానాకాలం పంటల సాగుకు సన్నద్ధం కావాలని... అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే కంపెనీలు, నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని...' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వ్యవసాయశాఖ అధికార్లతో ఇటీవలే సచివాలయంలో జరిపిన సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ...ఇప్పటికే అన్ని జిల్లాలకు సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని... ఈ సీజన్‌లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్‌లో ఉన్నాయని, సీఎంకు అధికారులు వివరించారు. కానీ, ఆచరణలో ప్రతి సంవత్సరం జరుగుతున్నది మరో విధంగా ఉంటున్నది. ఈ సంవత్సరం కూడా దానికి భిన్నంగా ఉండబోదని భావించాల్సి వస్తున్నది. మొత్తం విత్తన అవసరాల్లో ప్రభుత్వ విత్తన సరఫరా 20శాతం మాత్రమే. అలాగే ఎరువుల కొరత కూడా ఉంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని సాధారణం కంటే ముందే తాకాయి. తెలంగాణలో కూడా రుతుపవనాలు వ్యాపించాయి. ఫలితంగా రాష్ట్రంలో తొలకరి జల్లులు పడుతున్నాయి. దీంతో రైతాంగానికి ఆశ కలుగుతోంది. గత ఏడాది అకాల వర్షాలు, నాసిరకం, కల్తీ విత్తనాలు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవటం వంటి సమస్యలన్నీ రైతులను నష్టపరిచాయి. దీంతో రైతు ఆత్మహత్యలు కొనసాగాయి. ఇది బాధాకరమైన విషయం. అయినా సాగునే నమ్ముకొన్న రైతాంగం బాధల్ని దిగమింగుకొని మళ్ళీ ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు సిద్ధపడ్డారు. 'తమది రైతు ప్రభుత్వమ'ని చెప్పుకొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు అన్ని విధాలా తోడ్పడాలి. రాష్ట్రంలో ఈ సంవత్సరం కోటి 34 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు ఖరీఫ్‌లో సాగు కానున్నాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో వరి 66.80 లక్షల ఎకరాల్లో, పత్తి 50 లక్షల ఎకరాల్లో... అలాగే మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, సోయాబీన్, మినుములు, కంది, ఇతర ఉద్యానవన పంటలు వేయనున్నారు. ఇందుకు వరి విత్తనాలు 16.70 లక్షల క్వింటాళ్లు, 90 లక్షల పత్తి ప్యాకెట్లు, క్వింటాళ్ల కొద్దీ సోయాచిక్కుడు విత్తనాలు అవసరం అవుతాయి. అయితే విత్తనాలు అందుబాటులో ఉంచామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా, విత్తనాల లోటును ఆసరా చేసుకొన్న వ్యాపారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ప్రభుత్వం కఠిన చర్యల పేరుతో విత్తన కంపెనీలపై కాకుండా, అమ్మేవారిలో కొందరిపై చర్యలు చేపట్టి, చేతులు దులుపుకుంటున్నది. ఇది నకిలీ విత్తన సమస్యకు పరిష్కారం కాదు. ఈ సందర్భంగా జన్యు శాస్త్రవేత్త సుమన్ సహాయ్ చెప్పిన మాటలు గమనార్హం. "విత్తనాలపై ప్రైవేట్, కార్పొరేట్ బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యం భారత్‌లో వ్యవసాయ రంగానికి పెనుముప్పుగా మారింది. అన్నదాతలకు నష్టాలను మిగల్చటంతో పాటు నేల సాంద్రత దెబ్బతినటంతో సహా అనేక దుష్పరిణామాలకు కారణమవుతోంది. హరిత విప్లవ సమయంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో విత్తనాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేశారు. మొదట్లో అవి విత్తనాలను ఉత్పత్తి చేయించి రైతులకు పంపిణీ చేయించేవి. క్రమేపీ వాటిని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు కార్పొరేట్, బహుళజాతి సంస్థల రాజ్యం నడుస్తోంది." "సాగు విస్తీర్ణం లక్ష్యాలను ప్రైవేట్ రంగం తమకు అనుకూలంగా మార్చుకొంటోంది. రైతులను మోసం చేస్తోంది. కొనుగోలు చేసే రైతులకు రశీదులు ఇవ్వడం లేదు. విత్తన నాణ్యతను ముందుగా గుర్తించే వ్యవస్థ లేదు. పంటలు వేసి నష్టపోయిన తరువాతే లోపాలు బయటపడుతున్నాయి. మోసపూరిత సంస్థలపై చర్యల్లేవు. రైతులకు నష్టపరిహారం కూడా ఇచ్చే పరిస్థితి లేదు." ఈ పరిస్థితులన్నీ మారాలి. వాస్తవానికి ఖరీఫ్ సాగుకు విత్తనాలు, ఎరువులతో పాటు, రుణాలు, వ్యవసాయ పరికరాలు, పురుగు మందులూ అవసరమే. అవి కౌలు రైతులతో సహా పేద, మధ్యతరగతి రైతాంగానికి సగం సబ్సిడీతో సకాలంలో ప్రభుత్వమే అందించాలి. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సరఫరా చేయాలి. అన్ని పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర చట్టబద్ధంగా కల్పించి అమలు చేయాలి. ఇందుకు కేంద్ర, రాష్ట్ర పాలకులు తగిన ప్రణాళికలు రూపొందించి కృషి చేయాలి. అప్పుడే ఖరీఫ్ సాగుతో సంతృప్తికరమైన ఫలితాలు వస్తాయి.

# యుద్ధలాభం ఆయుధ వ్యాపారులకే



పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న 'మీసాల' మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది. ఇక్కడే మరొక బాధాకర పరిణామం%-%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని, చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మోదీ పాకిస్థాన్ పీచమణిచారన్న అభిప్రాయాన్నీ బలంగా నాటుతున్నారు. పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీదకు తెచ్చామని ఆయన కూడా ప్రకటించారు. ఈ అవకాశం, ఈ స్వేచ్ఛ తమకు ఇచ్చినందుకు భారత దళాలు ప్రధాని మోదీకి మొక్కుతున్నాయి అనేవారూ బయలుదేరారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇంతవరకూ జరిగిన నాలుగు యుద్ధాల్లో అసంఖ్యాకంగా సైనికులు మరణించారు. ఆయుధాలకోసం రెండు దేశాలు విశేషంగా డబ్బు తగలబెట్టాయి. భారత ఉపఖండంలో రాజకీయం ఇప్పటికీ మతోన్మాదం ప్రాతిపదికనే కొనసాగుతున్న మాట కాదనలేని సత్యం. కశ్మీర్ పరిణామాలకూ అదే ఇంధనమవుతున్నది. హిందూత్వ రాజకీయాల మత కోణం దేశ ప్రజల మధ్య సృష్టిస్తున్న విభజన గురించి వివరించనక్కరలేదు. మతపరంగానో, సరిహద్దు వివాదం పరంగానో యుద్ధం తలెత్తితే అవతలి దేశాన్ని చీల్చి చెండాడాలని, దాన్ని నామరూపాలు లేకుండా చేసేయాలని పళ్ళు పటపటా కొరకడాన్ని అటూ ఇటూ గల ప్రజలకు అలవాటు చేశారు. భారత సైనిక దళాల మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నరవానే యుద్ధాన్ని గురించి కొద్ది రోజుల క్రితమే మంచి మాటలు చెప్పారు. యుద్ధాలు బాలీవుడ్ సినిమాలు కావన్నారు, యుద్ధాల్లో ఎంతమంది చనిపోతారో, మరెంతమంది వికలాంగులై జీవితాంతం ఎడతెగని వ్యథను అనుభవిస్తారో గుర్తు చేశారు. కురుక్షేత్రం లాంటి యుద్ధ గాథలు సినిమాల్లో, నాటకాల్లో చూడ్డానికే బాగుంటాయి. ఒకరినొకరు నరుక్కోడం, శత్రువు రొమ్ము చీల్చి రుధిరమ్ము తాగడం వాస్తవంలో ఎంతమాత్రం కోరదగినవి కావు. ఇప్పుడు సరిహద్దుల రక్షణలో కన్నార్పకుండా కాపలా కాస్తున్నవారిలో, యుద్ధాల్లో ప్రాణాలు విడుస్తున్నవారిలో అత్యధికులు పేద బహుజనులే. ఉపాధి కరువై పొట్ట కూటి కోసం సైన్యంలో చేరుతున్నవారే ఎక్కువమంది. పహల్గాం ఉగ్ర దాడి బహు హేయమైనది. ఈ ఉన్మాదులు భారత, పాకిస్థాన్‌లు చేరువ కాకుండా అన్ని తంత్రాలను ప్రయోగిస్తున్నారు. రెండు దేశాల మధ్య మతపరమైన దూరాన్ని పెంచి దాన్ని అధిగమించడానికి వీలు లేని స్థాయికి తీసుకువెడుతున్నారు. భారత వ్యతిరేక ఉగ్రశక్తులకు పాకిస్థాన్ సైన్యం అండదండలు లభిస్తున్నాయి. అది పాక్ ప్రేరిత ఉగ్రవాదమే. అయితే ఈ విషయాన్ని మనం నమ్ముతున్నంతగా మిగతా ప్రపంచం నమ్మడం లేదు. మిగతా దేశాలు భారత్, పాకిస్థాన్లను ఒకేలా చూస్తున్నాయి. ఈ విషయాన్ని భారత పాలకులు తెలుసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌ను భారత్ గట్టి దెబ్బే తీసింది. అంతటితో ఆగకుండా పాకిస్థాన్ నిజస్వరూపాన్ని తెలియజేయడానికి దేశ దేశాలకు పార్లమెంటు సభ్యుల బృందాలను పంపించడం బాగుంది. అయితే అది కూడా రాజకీయ విభేదాలకు దారి తీయడం బాధాకరం. పాకిస్థాన్‌పై బలంగా విరుచుకుపడ్డాం గాని పహల్గాం దాడి ముష్కరులను కనుక్కోడంలో జాప్యం జరుగుతున్నది. వారెవరో స్పష్టంగా తెలిస్తే బాగుంటుంది. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలని భావిస్తున్న దేశాల ప్రజలు యుద్ధోన్మాదంతో వూగిపోడం సరైనది కానే కాదు. ఇది రక్షణ ఖర్చును ఆకాశానికి చేర్చి ప్రజలను కనీస విద్య, వైద్యం కూడా దొరకని దారిద్ర్యంలో కూరుకుపోయేలా చేస్తుంది. వాస్తవానికి టెర్రరిజం సమస్య చాలా లోతైనది. ప్రపంచ పాలకులు ముఖ్యంగా అమెరికా ఇజ్రాయెల్ వంటి దేశాలు చిత్తశుద్ధితో ఆలోచిస్తే వాటి అసలైన మూలాలు కనిపిస్తాయి. భారత పాకిస్థాన్‌లకూ ఇదే వర్తిస్తుంది. టెర్రరిజం గాని, వామపక్ష ఉగ్రవాదం గాని ఊరకే ఆకాశం నుంచి ఊడిపడేవి కావు. మెజారిటీ, మైనారిటీలు హాయిగా శాంతియుత సహజీవనం చేస్తున్న చోట సెక్యులరిజం వర్ధిల్లుతున్న దేశంలో మతపరమైన మెజారిటీని మైనారిటీల మీదికి రెచ్చగొట్టడం ప్రజాస్వామ్యమనిపించుకోదు. పాక్‌కు జీలం నది నీటిని ఆపడం గాని, ఘర్షణలకు కారణమయ్యారని భావించి వారి ఇళ్లు కూల్చి తల మీద కప్పు లేకుండా చేయడం గాని మానవీయమైన

# ప్రభుత్వోద్యోగులు జవాబుదారీగా ఉండాలి



పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాలు నిర్వీర్యం చేయకుండా నిరోధించడానికి ఆటంకం కలిగిస్తున్న 'సదుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టం, నేర విచారణ చట్టం తదితర చట్టాలలో ఉన్న నిబంధనలను రద్దు చేయాల్సిన అవసరం ఉంది.పాత-కొత్త భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం నిత్యం బాధితులు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వీరు ఆ అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన సమస్యల కోసం కొద్ది సంఖ్యలో ప్రజలు వీరి వద్దకు రావాలి. దానికి విరుద్ధంగా చిన్న సమస్యల నుంచి పరువు-మర్యాదలు, జీవన్మరణ సమస్యల దాకా వీరి వద్దకు వచ్చి మొరపెట్టుకుం టున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి చిన్న పనికీ రాజకీయ జోక్యం, పని భారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితో ప్రభుత్వ సేవకుల పరువుప్రతిష్ఠలు దిగజారుతున్నాయి. పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమ సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగులు ప్రజల్ని వేధిస్తున్నారు. పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనలు వారికి కవచాలుగా ఉన్నాయి. ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలు ఉంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులు పెట్టే బాపతు సామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్లకు అందుబాటులో ఉంటాయి. కాబట్టి నిరూపించుకుని, బయటపడడం సులువు. ప్రభుత్వోద్యోగి అధికార దుర్వినియోగాన్ని లేదా చట్టం నిర్వీర్యం చేయడాన్ని నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి చాలా కష్టమైన పని. అందువల్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారం చేయడంతో పాటు అసలు తమ వద్దకు సమస్య వచ్చేదాకా పరిష్కారం చేయకపోవడానికి కారణాలు ఏమిటో అధికారుల నుంచి సంజాయిషీ కోరాలి. అందులో నిర్లక్ష్యం లేదా కారణాలు సరిగా లేకపోతే వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమిస్తే, భవిష్యత్తులో ఈ తప్పిదాలు పునరావృతం కావు.

## పాకిస్థాన్‌ను ముంచిన
# మతమౌఢ్యం

మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెనుకబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమవుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది. తొలి నుంచీ అనుసరించిన మత ప్రేరిత విధానాల వల్ల పాకిస్థాన్ అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. ఇటీవల ఖతర్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన పాకిస్థాన్ ప్రధాని షహేబాజ్ షరీఫ్ 'తాము 75 ఏళ్ళుగా బిక్షాటన చేస్తున్నట్లు' వాపోయారు! 1947లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పుడు పాకిస్థాన్‌కు వ్యవసాయమే ప్రధాన ఆదాయవనరు. పాకిస్థాన్ భౌగోళికంగా భారత్ కంటే చిన్న దేశమే అయినప్పటికీ సమృద్ధ జలవనరులు, సారవంతమైన సాగు భూములకు నెలవైన పంజాబ్ కారణాన పాక్ ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉండేవి. అవిభక్త భారత్ విభజన నాటికి ఉన్న 921 ప్రధాన పరిశ్రమలలో కేవలం 34 మాత్రమే పాక్‌కు దక్కాయి. అవి కూడా ప్రధానంగా బెంగాల్‌లోని జనపనార పరిశ్రమలు మాత్రమే. 1950లో పాకిస్థాన్ తలసరి ఆదాయం 1268 డాలర్లు. ఇది అప్పట్లో భారత్ తలసరి ఆదాయం కంటే దాదాపు రెండు రెట్లు అధికం. అయితే కశ్మీర్‌ను స్వాయత్తం చేసుకోవడమే పాక్ జాతీయ రాజకీయాల ప్రధాన లక్ష్యమయింది. ఆ లక్ష్య సాధనకై భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధాలకు తెగబడింది. ఈ యుద్ధాలు, రాజకీయాల వల్ల పౌర, సైనిక పాలకులు పలు విధాల ప్రయోజనాలు పొందారు. అయితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దేశాన్ని అత్యధిక కాలం ఏలిన సైనికాధికారులు ఇస్లామిక్ భావజాలంతో కశ్మీర్‌ను బూచిగా చూపి పంజాబీలు, సింధీలు, బలూచీలు, పఠాన్లు, మహాజీర్లుగా విడిపోయిన దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టారు. అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు. సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్ఘానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్ఘాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు,

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101